క్లుప్తంగా

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

సాక్షి,యాదాద్రి : జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని మంగళవారం ఆర్‌బీఐ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ కె.నిఖిల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని కోరారు. రిజర్వు బ్యాంకు గుర్తించిన సంస్థల ద్వారానే ఆర్థికపరమైన లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ ద్వారా పరిష్కారం పొందవచ్చన్నారు. వివిధ మండల కేంద్రాల్లోనూ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆర్‌బీఐ డీజీఎం జగదీష్‌కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్య కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికావృద్ధి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ డీజీఎం కె.మోహన్‌దాస్, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ బి.చంద్రశేఖర్, ఆర్బీఐ ఏజీఎం గోమతి, మేనేజర్ సాయితేజ రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు రావాలి

యాదగిరిగుట్ట: ఈ నెల 19నుంచి నిర్వహించనున్న యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రానికి అనుబంధంగా ఉన్న శ్రీపూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ ఆలయ అధికారులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయాధికారులు రమేష్‌బాబు, వాసం వెంకటేష్, నగేష్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

భువనగిరి : అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యజమానులపై చ ర్య తీసుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏడీ ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

ఆత్మకూరు(ఎం): ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కూరెల్ల మత్స్యగిరి, మండల కార్యదర్శి కసరబోయిన సత్తయ్య, లింగారెడ్డి, మాద సోములు, బండ శ్రీను, బట్టి నర్సింహులు, మజ్జిగ ఎలందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

ఆలేరురూరల్ : ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫోర్ట్ ఎంఎస్‌సీ కంపెనీ, కళాశాల టీఎస్‌కేసీ విభాగం సంయుక్తంగా జాబ్‌మేళాను నిర్వహించారు. 50 మంది విద్యార్థులు జాబ్ మేళాకు హాజరుకాగా 13 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి కంపెనీ వ్యవస్థాపకులు కృష్ణ క్రాంతి తేజ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మన్‌నాయక్, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, అబ్బాస్, శ్రీనివాస్, వెంకటేష్, అంజద్, అధ్యాపకులు జయపాల్, రేవతి, హరిత, నందకుమార్, మల్లేషం, వెంకటేష్, ముత్యాలు, విద్యాసాగర్, బాలరాజు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

బీబీనగర్: ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం విటమిన్ 'ఏ'పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ చిన్నారులకు విటమిన్ ఏ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్ తులసి, ఏఎన్ఎం సునిత, అంగన్‌వాడీ టీచర్ దంతూరి బాగ్యమ్మ, ఆశాలు మంగమ్మ, సంధ్య, పిల్లల తల్లులు బార్గవి, జ్యోతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

మోత్కూరు : మోత్కూరు, అడ్డగూడూరుకు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల ఆలేరులో జరిగిన జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య మంగళవారం తెలిపారు. ఎంపికైన వారిలో మోత్కూరుకు చెందిన సాయి, అడ్డగూడూర్‌కు చెందిన జి.గోవర్ధన్, కంచనపల్లికి చెందిన చేడె నిశాంత్, తలపాక సాత్విక్‌లు ఉన్నారని తెలిపారు. ఈ నెల 16 నుంచి 19 వరకు సూర్యాపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

బొమ్మలరామారం : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. మండలంలోని చీకటిమామిడి, సోలీపేట్ గ్రామాల్లో గల ఎరువుల దుకాణాలను, వరి పంట పొలాలను మంగళవారం పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు మొగి పురుగు ఆశించడంతో పరిశీలించి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పద్మావతి, ఏఓపద్మ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలకు నిధుల కొరత

- అసంపూర్తిగా ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు
- కొన్నింటి పనులు 11 ఏళ్ల క్రితమే ప్రారంభం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


పల్లెర్లలో 2013లో శంకుస్థాపన చేసిన మహిళా సంఘం భవనం


కప్రాయపల్లిలో అసంపూర్తిగా ఉన్న బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం

ఆత్మకూరు(ఎం) : మండలంలో చేపట్టిన వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కొన్న స్లాబ్ దశలో ఉండగా మరికొన్ని పిల్లర్ల దశను కూడా దాటలేదు. నిధుల లేమితో పనులు ముందుకు సాగడం లేదు. పూర్తి చేసే దిశగా అధికారులు ప్రయత్నాలు చేయడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు ఇవీ..

- పల్లెర్ల గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణ పనులను 2013 మే 21న ప్రారంభించారు. ఇందుకోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4లక్షలు మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నిధులు సరిపోకపోవడంతో భవనం పూర్తి కాలేదు.
- పల్లెపహాడ్‌లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, అదనపు తరగతి గది నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి
- రహీంఖాన్‌పేటలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం సగంలోనే నిలిచిపోయింది.
- కప్రాయపల్లిలో బీసీ కమ్యూనిటీ హాల్ సగంలోనే ఉంది.

ఏళ్లు గడిచినా నిర్లక్ష్యమే..

ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రజల అవసరాల నిమిత్తం నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్లు, మహిళా సంఘాల భవనాలు ఏళ్లు గడుస్తున్నా పూర్తికాకపోవడం విమర్శలకు తావిస్తోంది. కొద్దిపాటి నిధులు విడుదల చేస్తే భవనాలు పూర్తికానున్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నూతన ప్రభుత్వంలోనైనా భవనాలను పూర్తి చేయాలని కోరుతున్నారు.

11 ఏళ్లు అవుతోంది



మా గ్రామంలో 2013లో మహిళా సంఘం భవనం కోసం అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. 11 ఏళ్లు కావస్తున్నా పనులు పూర్తికాలేదు. భవనం లేక పోవడంతో సమావేశాలు నిర్వహించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నూతన సర్కారైనా నిధులిచ్చి పనులు పూర్తి చేయాలి.

– గుర్రం రాజమణి, పల్లెర్ల

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



మండల పరిధిలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణాలు ఎక్కడెక్కడ నిలిచిపోయాయో వివరాలు సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ప్రస్తుతం నిధుల కొరత ఉంది. నిధులు మంజూరైన తర్వాత అసంపూరిత నిర్మాణాలను పూర్తి చేస్తాం.

– సునీత, పీఆర్ ఏఈ, ఆత్మకూరు(ఎం)

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామంలో రూ.50లక్షల హెచ్‌ఎండీఏ, రూ.8లక్షల ఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెసీమలు పచ్చగుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, ప్రత్యేకాధికారి సోమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, బ్లాక్, మండల, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, వల్లబోతు నారాయణ, నాయకులు బత్తుల శ్రీహరి, భార్గవ్, నర్సింహ, శ్రీనివాస్, కొంతం బుచ్చిరెడ్డి, పద్మ, నర్సింహా రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

ప్రజలకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అంతటి విజయలక్ష్మి, పోలోజు వనజ, ఆలె నాగరాజు, మంజుల, సైదులుగౌడ్, విజయ, ఉబ్బు వరమ్మ, శైలజ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


ధ్వజారోహణంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం కొనసాగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ధ్వజారోహణం, అష్టబలి, భస్వముద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పుట్ట బంగారం, అంకురార్పణ, గణపతి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు భారత బాలరత్నం, మంగళపల్లి రమేశ్, పాలాది యాదగిరి, సీత కృష్ణ, బోనగిరి యాదగిరి, భోగ సిద్ధిరాములు, గోలి యాదగిరి, గుండు బాల్‌నర్సింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- డీఈఓ నారాయణరెడ్డి


విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న డీఈఓ

భువనగిరి : విద్యార్థులు భాషా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని డీఈఓ నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం భువనగిరిలోని వెన్నెల కళాశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడానికి స్పెల్ విజార్డ్ పోటీలు దోహదపడుతాయన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్‌రావ్, సెక్టోరియల్ అధికారి లింగారెడ్డి, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు అశోక్‌రెడ్డి, వనజ, ఇంచార్జిలు మెతుకు సైదులు, అలీ, రమేష్ పాల్గొన్నారు.

25 నుంచి సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

భువనగిరి : టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు ఈనెల 25నుంచి జరగనున్నట్లు డీఈఓ నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25న టైలరింగ్ లోయర్, 26,27న హయ్యర్ పరీక్ష ఉంటుందన్నారు. ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. అలాగే డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు 24 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు www.bse.telangana.gov.in నుంచి హాల్‌టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


రామన్నపేట : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని మునిపంపుల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి తమ ప్రతిభను కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తిరుమల్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కంచి రవికుమార్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, అనిల్‌కుమార్, వనజాత, ఉమ తదితరులు పాల్గొన్నారు.


సంస్థాన్ నారాయణపురం : స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, శోభారాణి, తిరుమలదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

క్రీడా దుస్తుల పంపిణీ

భువనగిరి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లో చింతల యువ సేన ఆధ్వర్యంలో జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొననున్న క్రీడాకారులకు మంగళవారం క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు కుతాడి సురేష్, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కోనేటి గోపాల్, ప్రిన్సిపల్ పాపిరెడ్డి, మోతే మనోహర్, నాగారం నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మల్లేష్

మోటకొండూర్: కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన వంగాల మల్లేష్‌గౌడ్‌ను నియమిస్తూ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల మదార్‌గౌడ్, నెమ్మాణి సుబ్రహ్మణ్యం, గంగపురం మల్లేష్, భూమండ్ల అశోక్, కొమ్మగాని ప్రభాకర్, జంగారెడ్డి, ఇస్తారి పాల్గొన్నారు.

కత్తితో దాడి.. కేసు నమోదు

భువనగిరి క్రైమ్ : పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తాలో వ్యక్తిపై కత్తితో దాడి చేయగా కేసు నమోదైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. హౌసింగ్ బోరు కాలనీకి చెందిన మధు చారి జగదేవ్‌పూర్ రోడ్డులో మూత్ర విసర్జన కోసం వెళ్తుండగా పక్కనే జూస్ సెంటర్‌కు చెందిన అబ్దుల్ మహ్మద్ కత్తితో దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్సై నాగరాజు తెలిపారు.

నాలుగు పాడి గేదెలు అపహరణ

రామన్నపేట : నాలుగు పాడిగేదెలు అపహరణకు గురైన సంఘటన మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామశివారులో మంగళవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతులు బండ నర్సిరెడ్డి, శంకర్‌రెడ్డిలు రోజు మాదిరిగానే గేదెలు, దూడలను చిట్యాల రోడ్డువెంట హరిహరిపుత్ర రైసుమిల్లు సమీపంలోని రైల్వే ట్రాక్‌వద్ద గల కొట్టంలో కట్టేసి వచ్చారు. మంగళవారం ఉదయం ఐదగంటల సమయంలో కొట్టంవద్దకు వెళ్లగా గేదెలు కనిపించలేదు. తాళ్లు తెంపుకుని వెళ్లి ఉండవచ్చని చుట్టుపక్కల బావులవద్ద వెతికిన కన్పించకపోవడంతో పోలీసులు ఫిర్యాదు చేశారు.

'శాసనసభలో మాట్లాడని మాజీ సీఎంకు సభలు ఎందుకు'

భువనగిరిటౌన్ : తెలంగాణ శాసనసభలో ప్రతిపక్ష హోదాలో ప్రజల కోసం మాట్లాడని మాజీ సీఎం కేసీఆర్‌కు బహిరంగ సభలు ఎందుకని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో మంగళవారం శివసేన పార్టీ ఆధ్వర్యంలో నల్గొండలో జరిగే బీఆర్‌ఎస్ సభకు ఎవ్వరు వెళ్లద్దని చేతులు జోడించి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శివసేన నాయకులు జ్ఞానేశ్వర్, నమిలే శేఖర్, స్వామి గౌడ్, వాసగోని సత్యనారాయణ, సతీష్ పాల్గొన్నారు.

ఆమేయ కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన

భువనగిరి రూరల్ : మండలంలోని రామకృష్ణపురంలో గల ఆమేయ కృషి విజ్ఞాన కేంద్రాన్ని మంగళవారం న్యూ ప్రెసిడెన్సీ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞానకేంద్రంలోని పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆమేయ కృషి వికాస కేంద్రం నిర్వాహకులు జిట్టా బాల్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, పాఠశాల అధ్యాపకులు సామ మల్లారెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

చౌటుప్పల్ : పట్టణంలోని వలిగొండ రోడ్డులో 113, 114 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడాలని యువజన కాంగ్రెస్ నాయకుడు తొర్పునూరి రవి మంగళవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. తక్షణమే సదరు భూమిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆక్రమణదారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం


మోత్కూరు: కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు


మోటకొండూర్ : వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మోత్కూరు : ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అన్నారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య కాలనీలో ఈ నెల 16న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన కర పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలన్నారు. రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల జీవన ఆదాయం పడిపోయిందన్నారు. దేశ వ్యాప్త సమ్మెలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, నాయకులు లక్ష్మి, కందుకూరి అండమ్మ, తాటి సావిత్రి, అలివేలు, ఎం.డి.సహారా, బొమ్మగాని సావిత్రి, కళ్యాణి, మెతుకు అంజయ్య, ఉమారాణి పాల్గొన్నారు.

దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలి

మోటకొండూర్: ఈ నెల 16న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, బొలగాని అశోక్, రేగు నరసింహ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ఈ నెల 16న దేశ వ్యాప్తంగా తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మిక వ్యతిరేఖ చట్టాలను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, దోడ యాదిరెడ్డి, చిలువేరు అంజయ్య, శ్రీనివాస్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌చారి, యాదవరెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

రాజాపేట : పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ వేతనాలను వెంకటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 16 నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలన్నారు. సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వడ్లకొండ వరలక్ష్మి, నాయకులు సందప్, భూలక్ష్మి, శోభ, గౌరమ్మ, సరిత, అశోక్, మహేష్, మల్లేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దు


బీబీనగర్ : అవగాహన కల్పిస్తున్న వైద్యులు

బొమ్మలరామారం : విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దని బీబీనగర్ ఏయిమ్స్ సైకియాట్రిక్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెస స్ఫూర్తి అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థులకు స్ట్రెస్ మెనేజ్‌మెంట్ పై అవగాహన కల్పించారు. ప్రణాళిక చదవాలని, పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమిస్తే పరీక్షలలో విజయం వరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏయిమ్స్ వైద్యులు పియాన్స్ సంజయ్, మండల వైద్యాధికారి శ్రవణ్ కుమార్, ప్రవీన్, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దు

బీబీనగర్: విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దని డిప్యూటీ డీహెంఎచ్ఓ శిల్పిని, పీహెచ్‌సీ వైద్యాధికారి యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మానసిక ఒత్తిడి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలంలోనిఅన్ని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు మోటీవేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ లు మాట్లాడుతూ పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలనే అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సత్యం, బాలమని, శ్రీదేవి, దాసు ,జైనులవుద్దీన్, నాగరాజు పాల్గొన్నారు.

రామన్నపేట : పరీక్షలంటే భయపడొద్దని గుండాల మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం రామన్నపేట శ్రీహిందూ కళాశాల, వెల్లంకి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల సన్నద్ధత -ప్రేరణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. పరీక్షల సమయంలో కంగారు పడితే సరైన సమాధానాలు రాయలేరన్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, సీఆర్పీ సౌభాగ్య ఉన్నారు.

నిధులు విడుదల చేయాలి

ఆలేరురూరల్ : ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో కాశపాక దయాక ర్ అధ్యక్షతన తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమావేశం నిర్వహించారు. కా ర్యక్రమంలో లింగస్వామి, వెంకటేష్, మహేష్, యాదగిరి, హేమలత, రాజు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి చేనేత టై అండ్ సిల్క్ చీరల ఉత్పత్తిదా రుల సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవా రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భార త లవకుమార్, గౌర వ అధ్యక్షుడిగా కర్నాటి బాలరాజు, ఉపాధ్యక్షులుగా ముత్యాలు, రామనర్సింహ, ప్రధానకార్యదర్శిగా మున్కూరి నర్సింహ, సహాయ కార్యదర్శులుగా గంజి బాలరాజు, వనం దశరథ, సీత సుధాకర్, కోశాధికారిగా రమేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా భారత రఘుపతి, సభ్యులుగా వనం శంకర్, సీత భవానీ, సత్యనారాయణ, శంకరయ్య, రచ్చ భాస్కర్, సీత కృష్ణ, శ్రీనివాస్, భాస్కర్ ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మోటకొండూర్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మదార్‌గౌడ్, సుబ్రహ్మణ్యం, మల్లేష్, మహేందర్, అశోక్, రంగయ్యగౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని తూప్రాన్‌పేటలోని ఎస్సీ బాలికల గురుకులంలో మంగళవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం స్కూల్‌బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జయంత్‌కుమార్, ప్రిన్సిపల్ ఓ.స్వర్ణరత్నం, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 20న మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న టాలెంట్ టెస్టుకు సంబంధించి కరపత్రాలను మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిజామ్, మహేష్, సురేష్, ప్రవళిక, మానస పాల్గొన్నారు.

ఏరువాక వనరులను వినియోగించుకోవాలి

భువనగిరి రూరల్ : ఏరువాక వనరులను వినియోగించుకోవాలని ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం , బొమ్మాయిపల్లి గ్రామాల్లో మంగళశారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం ఆధ్వర్యంలో గ్రామ విశ్లేషణ వ్యూహ పటం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కె.మమత, విద్యార్థినులు జ్యోతిక, సమ్రీన్, ఉమాసాయి, మానస, స్నేహ, ఏఓ అనీల్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, ముచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, దుర్గాభవాణి, మే ఘన, కీర్తణ, వర్షిత, సౌమ్య, మమత పాల్గొన్నారు.

భువనగిరి మీదుగా సీఎం, మంత్రుల కాన్వాయ్


భువనగిరి బైపాస్ నుంచి వెళ్తున్న బస్సులు, కాన్వాయ్

భువనగిరిటౌన్ : సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల బృందం మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించేందుకు మంగళవారం భువనగిరి పట్టణంలోని బైపాస్ మీదగా వెళ్లారు. హైదరాబాద్ నుంచి మేడిగడ్డ బ్యారేజీకి మూడు బస్సుల్లో తరలివెళ్లారు.

క్షేత్రపాలకుడికి ఆకు పూజ


ఆకుపూజ నిర్వహిస్తున్న ఆచార్యులు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయంతో పాటు విష్ణు పుష్కరిణి వద్ద, పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామికి సింధూరం, పాలతో అభిషేకం చేశారు. అనంతరం తమలపాకులతో ఆకుపూజ జరిపించి నైవేద్యం సమర్పించారు. ఇక ప్రధానాలయంలో నిత్యారాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, జోడు సేవ తదితర కైంకర్యాలు నిర్వహించారు.

అరటి మొక్కలు నాటిన అధికారులు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి అనుబంధంగా ఉన్న మల్లాపురం రోడ్డులోని గోశాలలో ఆలయ ఈఓ రామకృష్ణారావు ఆధ్వర్యంలో మంగళవారం అరటి మొక్కలు నా టారు. హైదరాబాద్‌కు చెందిన ఓ భక్తుడు 200 అర టి మొక్కలను పంపిణీ చేశారని, ఆ మొక్కలను ఆలయ అధికారులతో కలిసి నాటినట్లు వెల్లడించారు.

ఘనంగా ధన్వంతరి హోమం

తుర్కపల్లి : మండలంలోని ములకలపల్లి గ్రామ పరిధిలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో మంగళవారం ధన్వంతరి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహావచనం, మంట ఆరాధన, ధన్వంతరి విగ్రహ అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య విమల, రమాకాంత్ శర్మ, సాయి రామకష్ణ శర్మ ,రామానంద శర్మ, సాయి రామ శర్మ, రాఘవాచారి పాల్గొన్నారు.